# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై

# డిసెంబరు 7న చలో అసెంబ్లీ

## జయప్రదం చేయండి – యుటియఫ్

అప్రెంటిస్ ఉపాధ్యాయుల జీతంపెంపు, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, పండిత, పిఇటి పోస్టులు అఫ్‌గ్రేడేషన్, ఎయిడెడ్, మున్సిపల్ తదితర ఉపాధ్యాయుల ముఖ్య సమస్యల పరిష్కారానికి **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)** ముఖ్యమంత్రికి 2లక్షలు పోస్టుకార్డు క్యాంపైన్ నవంబరు 15 నుండి 30 నిర్వహించింది. ప్రతి ఉపాధ్యాయుడు తమ సమస్యలు పరిష్కరించాలని స్వయంగా ముఖ్యమంతికి సుమారు లక్ష ఉత్తరాలు వ్రాసారు. ప్రభుత్వం స్పందించక పోతే డిసెంబరు మొదటి వారంలో రెండవ దశ పోరాటానికి సిద్ధంకావాలని గత కరపత్రంలో తెలియజేసాము.

ఉపాధ్యాయుల ముఖ్య సమస్యలు పరిష్కారానికి, యుటియఫ్, పిడిఎఫ్, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, అధికారులతో అనేక ప్రాతినిధ్యాలు చేస్తున్నా, పోరాటాలతో వత్తిడి చేస్తున్నా ప్రభుత్వంలో కదలిక కల్పించడం లేదు. అందుకే మరోసారి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా డిసెంబరు 7న చలో అసెంబ్లీ పిలుపునిస్తున్నాము. సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వంపై మరోసారి వత్తిడి తీసుకురావాలి. వేలాది మందిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

**పరిష్కరించాల్సిన డిమాండ్లు**

1. **డిఎస్‌సి 12008 ఉపాధ్యాయుల అప్రెంటిస్ సర్వీస్‌కి టైమ్ స్కేల్‌లో ప్రారంభ వేతనం చెల్లించాలి.**
2. **నెలకి - 398తో పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.**
3. **2003, 2006,2008 డిఎస్‌సిలలో నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి.**
4. **యాక్ట్ 37/2005 సవరించి ఎయిడెడ్ టీచర్ల అన్ ఎయిడెడ్ సర్వీస్‌కి రక్షణ కల్పించాలి.**
5. **ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దుతో చెల్లించాలి.**
6. **పండిట్, పిఇటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.**
7. **యాక్ట్ 1/2005 రద్దు చేసి అప్‌గ్రేడ్ పండితుల జీతాలకు రక్షణ కల్పించాలి.**
8. **గిరిజన, ఎయిడెడ్ పాఠశాలల్లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.**
9. **మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ప్రకటించాలి.**
10. **గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.**
11. **ఎయిడెడ్ స్కూళ్ళలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి, ప్రమోషన్‌లు ఇవ్వాలి.**
12. **విజయవాడ, విశాఖ కార్పొరేషన్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దుతో చెల్లించాలి.**
13. **ఎంఇఓ, డిప్యూటీ ఇఓ, జెఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.**
14. **మహిళా టీచర్లకు చైల్డ్‌కేర్ లీవ్ (2సం॥లు) మంజూరు చేయాలి.**
15. **1991-1995 మధ్య అపాయింట్ అయిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌కి జి.ఓ.119 వర్తింప చేయాలి.**
16. **మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ పథకాన్ని వర్తింప చేయాలి.**
17. **మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలపై ప్రీ ఆడిట్ తొలగించాలి.**
18. **హైస్కూళ్ళలో బోధనేతర సిబ్బందిని నియమించాలి.**

ఉద్యమాభివందనములతో .......

.............................

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**

**తేది : 30.11.2011**

..................... జిల్లా